# విషయసూచిక

## 100 వ మజిలీనుండి 141 వ మజిలీవరకు వచ్చు కథలు


| | | |
|---|---|---|
| 1. | జితవతి కథ | 2 |
| 2. | యోగసక్తక కథ | 5 |
| 3. | వసువుల కథ | 9 |
| 4. | నారదుని కథ | 18 |
| 5. | జితవతీ ప్రవాసము కథ | 22 |
| 6. | చిదానంద రమానందుల కథ | 23 |
| 7. | బ్రహ్మానంద యోగి కథ | 30 |
| 8. | మాయాపరీక్షుని కథ | 38 |
| 9. | రాజయోగి కథ | 48 |
| 10. | ప్రభాకరుని కథ | 50 |
| 11. | పెద్దపులుల కథ | 55 |
| 12. | సన్యాసుల కథ | 64 |
| 13. | వసిష్ఠుని కథ | 68 |
| 14. | వీరసింహుని కథ | 81 |
| 15. | అశోకవనము కథ | 92 |
| 16. | చంపక కథ | 97 |
| 17. | విభీషణుని కథ | 100 |
| 18. | తేజోవతి కథ | 109 |
| 19. | హరిదాసు కథ | 121 |
| 20. | కలభాషిణి కథ | 127 |
| 21. | భుజగాసురుల యుద్ధము కథ | 132 |
| 22. | మహాయోగి కథ | 139 |
| 23. | గుణదత్తుని కథ | 148 |
| 24. | సురూపుని కథ | 159 |
| 25. | గోమిని కథ | 165 |
| 26. | పద్మిని కథ | 176 |
| 27. | మృగదత్తుని కథ | 182 |
| 28. | ఉదయార్కుని కథ | 189 |
| 29. | సుమేధుని కథ | 194 |
| 30. | గదాధరుని కథ | 197 |
| 31. | అపవాద విచారణ కథ | 205 |
| 32. | పద్మినీ గుణదత్తుల సమ్మేళనము కథ | 216 |
| 33. | కుశలవుల కథ | 223 |
| 34. | జంగమదేవర కథ | 233 |
| 35. | సురస కథ | 240 |
| 36 | అల్పుని కథ | 244 |
| 37. | యమున కథ | 253 |
| 38. | ఉపవర్ష కథ | 259 |
| 39. | సుగతుని కథ | 263 |
| 40 | యుద్ధము కథ | 271 |
| 41. | దూతసు సమాచుల కథ | 275 |
| 42. | వికటదంతుని కథ | 279 |
| 42. | సూర్యవర్మ కథ | 280 |

గంధమాల్యాద్యలంకారంబు లర్పించి
పూజించె వెసనొక్క పూవుఁబోఁడి
పాదంబులొత్తె సద్భక్తి నొక్కవధూటి
తాంబూలమిచ్చెఁ బైదలి యొకర్తు
గీ. జితవతీసతి గనుసన్న జేసినంత
చెలులు సకలోపచారముల్ జేసిరట్టు
లమర కాంతకు నంతరంగమునఁ జెలఁగి
వారిభక్తికి నామె దీవనలొసంగ.

సింహాసనాసీనయై యున్న యన్నిలింపాంగనయెదుర నంజలి పుటంబు శిరంబునంజేర్చి వినయంబు దీపింప జితవతియల్లన నిట్లనియె.

శా. దేవీ! నీవు సమస్తలోకముల రక్షింపన్ బ్రోచు శర్వాణివో?
శ్రీవో? పద్మజురాణివో, సురపతిస్త్రీవో? మరుత్కాంతవో
దేవరాతి వధూటివో? పసుపురంధ్రీమౌళివో? కావలెఁ
భావింపన్నవదీయరూప విభవప్రాగల్భ్యముల్ దివ్యము
ల్గావే? మామక పూర్వపుణ్య పరిపాక ప్రాప్తిచేఁగాక మా
కీ రీతిఁ బ్రసన్న వౌదువె? కృపాదృష్టిన్ బ్రసాదింపుచున్
బ్రోవంగాఁదగుదమ్మ మమ్ముఁగను బ్రాపుంజేర్చి సద్భక్తితోఁ
గావింతుం గొనవమ్మ నీకిదె నమస్కారంబు లోకేశ్వరీ.

అని అనేకవిధంబులం బొగడుటయు నవ్వేలుపుఁ జవరాలు తదుపాసనకెంతేని సంతసించి యమ్మించుఁబోఁడి కర్ధాసనంబిచ్చి యక్కునం జేర్చుకొని గారవించుచు నపారగౌరవంబేపారఁ దరుణీమణీ! నీపుప్రియంబునఁ గడుపిన్నవయ్యుఁ ప్రోవవలె నాకపూర్వసత్కారములు గావించితివి. నీయుపచార పరిగ్రహంబు నాడెందము నీయందు నెంతో ప్రేమ జేయుచున్నది. నీపేరేమి? యెవ్వనిగూఁతురవు? భర్తయెవ్వఁడు? ఇది యేపురము అని అడిగిన జితవతి కుతూహలమతియై యిట్లనియె.

భగవతీ! నాపేరు జితవతియందురు. ఇది భోజనగరము. ఉశీనరుండను మహారాజు పురము పాలించుచుండెను. నే నాతని పుత్త్రికను నాకింకను వివాహముకాలేదు. వీండ్రందఱు నా సఖురాండ్రు. వీండ్రు పరిచారికలు, వీరు చుట్టములు. మేమీతోయి వెన్నెలసేవింపుచు నమృతకరు నారాధింపుచుండ నీ మందనము నాటోసిటంబడినది. దీని దేవతా ప్రసాదముగా స్వీకరించి మఱియుచుండ నింతలో నీవు సాక్షాత్కరించి

ముండు నామాట మన్నించునా ? మహాత్ములకు దయయుండదా ? మనసుకలుగునట్లు పాదంబులంబడి ప్రార్థించెదను. కనికరించి వారిని విడిచిన ధన్యులమే యగుదుము. విడువకున్న నాశాపము నేను భరించుకున్నట్లు చేయకుండునా ? అత్తపసి భార్య యరుంధతి మహాదేవి కడుయిల్లాలని చెప్పుకొనియెదరు ఆ సాధ్వీమణియైన నన్ను మన్నింపదా ? ఒక్క యుక్తాయుక్త వివేకము లేక శిక్షించిన సుగుణములెన్నియున్నను నిరర్థకములు. వసువులు పరోపకారము కొరకై చేసినపని తప్పని యెంచి శపించుట వశిష్ఠునిది తప్పు. మునులు సుకోపులు. చిన్న తప్పునకే పెద్దగా నలుగుదురు. అరుంధతిగి శపించుచుండ దాపుననుండి వారింపక యూరక వినుచుండిన యరుంధతీదేవి రెండవ తప్పు సంతతము భర్త పాదంబులపై దృష్టులనిడి కూర్చుండినంతనే యుత్తమురాలై పోయినదాయేమి ? భూతదయ సర్వగుణశ్రేష్ఠమని గ్రంథములుద్ఘోషించుచున్నవి. ఒకవేళ నీవార్త యరుంధతి వినలేదేమో ? ఇందులకు వెరద్దిమేదిగా గారణముున్న దేమో ? యని యనేక ప్రకారములం బలపోయుచు రోహిణితో నుపన్యసించుచు నడుచుచుండెను

**రోహిణి:**—సఖీ! జితవతీ! నీమాటలన్నియు సత్యములే. మహర్షులు కొంతు లయ్యు నవమానతులైనప్పుడు క్రోధరూపులగుదురు. వసువులు చోరకృత్యముగావించిరి. ఎట్టైన ముచ్చిలించుట తప్పుగాదా అది అట్లుండనిమ్ము, మనము గుమ్మడికాయలో నావగింజంత పయనము చేయలేదు. ఆయాశ్రమ మింతదూరమందున్నదని యడుగుచుంటివి. హిమవత్పర్వతము దాటి పోవలయునట. ఇట్టి కష్టముల నీవెప్పుడైన బడియుంటివా? అప్పుడే నీమొగము సొగసింతవాసిన కిమ్మిరలె వాడజొచ్చినది మన యుద్యమము సముద్రమున కేతామెత్తినట్లున్నది. పరదేశవాసక్లేశము సామాన్యము కాదు. అని యేమేమో చెప్పుచుండ వినిపించుకొనక జితవతి మధ్యాహ్నముదనుక నేక దృష్టితో గుఱ్ఱమును నడిపించుచుండెను. గ్రామమేదియు గనంబడినదికాదు. పోవం బోవ నయ్యరణ్యాంతరంబున నితాంతశీతల మధురసలిల విలసితంబగు కాసారంబు తీర భూరుహశాఖా సమాచ్ఛాదితంబై వారికి గన్నులపండువ గావించినది. తత్తటనికటవట విటపిచ్ఛాయ నా యబలలు గుఱ్ఱము దిగి గమనాయాసము వాయ నాతటాక తోయమున నవగాహన స్నానము గావించిరి.

అప్పుడు జితవతి రోహిణితో, సఖీ! ఇంతవేళ మిగిలినను నాకు నాకలియు దప్పియుం గొంచమైనం బొడమినది కాదేమి! దేవతాశ్రేష్ఠులైన వసువుల వాత్సల్యమున నేమో? అనుటయు రోహిణి నవ్వుచు బూవుంబోడీ! సందియమేల? కాకున్న నీవింత సేపు నిలువగలవా? వినుము నిన్న నీవు త్రాగినవి వాడుకగా బుచ్చుకొను పాలుగావు.

చుండెను. తీరస్థులు వానికి హానికిఁ దొరకునని పందెములు వైచికొనుచుండిరి. గాండ్రిద్దరు నొక్కసారియే యద్దారువునొద్దకుఁ బోయి నాది నాదియని కేకలు వైచుచు దానిపై జేతులు వైచిరి.

అలయికలుదీర నా దారువుపైఁ గాళులు మోపికొని యున్న యొక పులి వారి రొదవిని గాండ్రుమని అరచినది. ఆ ధ్వని విని యా యీతగాండ్రు బాబో పులి పులి అని అరచుచు మరలి దరిదెస కీదికొని పోవుచుండిరి. అంతదనుక నా దారువు నూతగాఁ బ్రవాహవేగంబునం బోవు వ్యాఘ్రం బప్పుడా కాష్ఠంబు వదలి యా యొడ్డు వైపున కీద మొదలు పెట్టినది. అది వారిం దరిమికొని వచ్చుచున్నదని తలంచి తటస్థులు పులి పులి అని పెద్దకేకలు వైచుచు ధాసి ధాసి అని అదలించుచుఁ జప్పటులు గొట్టఁ బ్రారంభించిరి.

ఆ పులి మూపుపై శిరంబు మోపి పండుకొనియున్న యువతి యొక తె యా చప్పుడులు విని అదరిపడి లేచి తీరము వంక జూచుచుండెను. ఆ మృగంబు వారి అరపులకు బెదరక పదిలముగా నీదికొని పోయి వీపుపైనున్న మదవతి కదలకుండ నొకచో గట్టెక్కి నిలువంబడినది.

దానిం గాంచి యందున్న వారెల్ల పికాపికలై తలయొక్క దెసకుఁ బారిపోఁ దొడంగిరి. వివిక్తమైయున్న యా ప్రదేశమున నా యువతి పులిం డిగి తడి పుట్టంబు బిండికొని పైట చెరఁగటచే నా పులిమేని తడి యద్దుచు నేదివంక జూచి యేదియో ధ్యానించుచుండెను.

మఱియు నా పెద్దపులిని ముద్దుపెట్టుకొనుచు మృగరాజమా ! నీకు నే నేమి యుపకారము జేసితినని నన్నుఁ జంపక ముంపక యాదరి జేర్చితివి? నేను గృతఘ్నురాలనని యెఱుంగవు కాబోలును. అందఱి వలనం బనులుగొనుటయే కాని యొక్కరికిం బ్రత్యుపకారము జేయఁజాలను. నీతోడి పులియు నాతోడి చెలియుం గొట్టికొని పోయిరి. వారింగలసికొందము పద పద అని పలుకుచు నా జవరాలు ఏటి తీరమున మెల్లగా నడువం దొడంగినది. ఆ పులియుఁ దోఁక యాడించుచు నామె మేను మూర్కొనుచు వెనువెంట దూడవలె నడచుచుండెను.

ఆ వింత దవ్వులనుండి చూచి పౌరులు వెరఁగుపాటుతో నోహో ! యిది పెంపుడు పులి కాఁబోలు తెలియక భయపడితిమని పలుకుచు మెల్ల మెల్ల దాని దాపునకుఁ జేరికొని వెంట నడువఁ దొడంగిరి. పులి యేమియు బెదరక అమ్మదవతి వెనుక నడుచుచుండెను.

గ్రామంబునఁ బౌరులు భయము విడిచి పడతిని బిలిచి వింతఁగా జూచుచుఁ

న్నఁడైన ప్రవరుఁడను విప్రకుమారునికిచ్చి వివాహముగావించి యల్లునిఁ దన యింటనే యుంచుకొనియెను.

కాలక్రమంబున సురస మేనయౌవనము పొడసూపినది. నాళీకశరుండు ప్రీతి కంబులం బ్రవేశించి వింతకాంతి గలుగఁజేసెను. కుచవేణీభరంబునఁ బూర్వకాయంబు గ్రుంగం దొడిముఁదతలోయన వళిత్రయంబు చిత్రగతిం బ్రకాశించెను. స్తనజఘనంబులు ఘనంబులై విజృంభింప మధ్యంబితరాభివృద్ధి జూచి యోర్వక క్రుశించెనోయన దృశ్యాదృశ్యంబై యొప్పె. నెవ్వరు నితరులజూచి యోర్వనివారు క్షీణింపకుందురా? సర్వావయవసుందరయగు నమ్మగువ తొలి జవ్వనంబునఁ బూవిల్లుని మలికెవోలె సర్వజనమోహనంబై విరాజిల్లెను.

సురస మనోహరుండగు ప్రవరుండు రసిక ప్రవరుండగుట నిజవధూప్రతీక మదనప్రవేశం బరసి యాసరసిజాననం గూడ దొందరపడుచుండెను. అగ్నివర్మయుఁ బుత్రికాగాత్రవికాసఁ దెలిసికొని విధిక్రమంబున శుభముహూర్తమునఁ బ్రథమక్రియామహోత్సవంబు గావించెను.

నాఁటిరేయి సురసను గనకరత్నమణి భూషాంబర విశేషంబుల నలంకరించి సఖీజనంబు శోభనగృహంబున కనిపి పూసెజ్జం బతి ప్రక్కం గూర్చుండఁబెట్టి గంధములు పూయించుటయుఁ మాలికలు వైపించుటయు అత్తరు రాయించుటయుఁ బన్నీరు జల్లించుటయుఁ దాంబూలముల నిప్పించుటయు లోనగు శృంగారలీలల గావింపఁజేసి తలయొక నెపంబున నవ్వలికిఁబోయి తలుపు బిగించిరి.

సురసయుఁ దటాలున శయ్యనుడిగి తలుపుమూల దాగినది. తోడనవచ్చి ప్రవరుం డప్పిగురుఁబోఁడిం కౌఁగిటఁ గ్రుచ్చి తల్పంబునం జేర్చి చిట్టకంబులం గావింప నెట్టుకొనుచుఁ గన్నీరు గారవెక్కి వెక్కి యేడ్చుచు సురస విరసత్వంబు జూపిన నలిగి అతండు విడుచుటయు నప్పడఁతి పుడమిం బండుకొని యేడ్చుచుండె నింతలోఁ దెల్లవారినది.

చెలులు మూగికొని కసరుచుఁ జాలుచాలు నీయల్లరియంతయుం దెల్లమైనది నీయాగడము తల్లికిం జెప్పెదముసుమీ?

చ. చదివితి వెంతయేని నెఱజాణవు పెద్దరికంబుమీర నా
ప్పిదముగ మాటలాడి వెరపించెద వొండ్లను దప్పుజూపి తె
ల్పెదవు పతివ్రతా సుగుణవృత్తుల నింతకుఁ బూర్వ మిప్పుడో
మదపతి యెందుదాచితివి మాకడఁ జెప్పెదు నీతులన్నియున్.

క. చెలినీవు నిన్నరాతిరి
చెలువునికడఁ జేసినట్టి చేష్టలనెల్లన్

